# అంతులేని కధ!

'తన దేహంని చితిలో చూస్తూ చావడం ఒక అనుభవం!'

'దీన్ని నేను ఎక్కడ చదివాను?' అని షణ్ముగంకి అప్పుడు గుర్తురాలేదు. తను రాసిన 700 పేజీల నవల తన కళ్ళముందు ఆహుతి అవడం చూస్తూ అతను నిల్చున్నాడు.

తనే దహనమవుతున్నట్టు అతనికనిపించింది. ఈ అనుభవం ఎంతమందికి దొరుకుతుంది? అదిగో, అక్కడ కాలుతున్న ప్రతీ అక్షరం అతని రక్తంలో పుట్టినది. అవును, అది అతనికే సొంతం; అతనికి మాత్రం అర్ధమయే అంతరంగ, సృజనాత్మక ప్రయాస. సాహిత్య ప్రపంచం అతని రచనలు అంగీకరించలేదు. అందువలనే అతను తన యావత్తు కృషిని అగ్నికే అర్పించేసాడు.

'కధ పేరు బాగుంది సార్, ఆ పేరుతోనే మరొక కొత్త నవల రాసి ఇవ్వండి', అన్నాడు ఒకతను. ఇంకొకతను 'దీన్ని ఎనిమిది పేజీలలో ఒక కధానికగా రాసి ఇస్తారా?' అని అడిగాడు. ఇతరులకంటే తన్ను ఒక విమర్శకుడుగా భావించి ఒకతను చెప్పిన మాటలు విన్నతరువాతే షణ్ముగంకి తన రచనని తగలబెట్టాలనే ఆలోచన కలిగింది. 'మంచి రచన అంటే మిఠాయిలాగ చప్పరించడానికి సులువుగా ఉండాలి సార్, గులకరాళ్ళలాగ ఉంటే ఎవరు మింగగలరు?' అని అడిగాడు అతను.

కాలుతున్న జ్వాలలో షణ్ముగం ఒక సిగరెట్టు వెలిగించుకున్నాడు. ఆతను రాసిన అక్షరాలు పొగ పొగగా బయటికి వచ్చాయి. తరువాత వలయం వలయంగా కనిపించాయి. చూడడానికి వలయంలు ఎంత చోద్యంగా ఉన్నాయి!

అతను వెళ్ళి మంచంమీద వాలాడు. గభీమని వర్ణించలేని ఒక శోకం అతన్ని ఆగట్టుకుంది. ఆఖరికి తను - షణ్మగం - పరాజయమా? అనే ప్రశ్న విశ్వరూపం ఎత్తి అతని ముందు నిల్చుంది.

'ఏది జయం? ఏది పరాజయం?'

అన్ని పేజీలు దహనమైపోయాయి. అతను చితి దగ్గరకి వెళ్ళి బూడిదని తేరిపారి చూసాడు. తటాలున ఒక ఆలోచన లేచింది: 'ఈ బూడిదని ఒక పొట్లంగా కట్టి ఆ విమర్శకుడికి పంపిస్తే - 'ఇది నా నవల సూక్ష్మరూపం. మెత్తని మిఠాయిలాగ లేకపోయినా, ఇప్పుడు దీన్ని నమలడం సులభం!' - అనే సందేశంతో?

అసలు తన పాఠకులకి తనగురించి అవగాహన కలగాలనే ఆకాంక్ష అతనికి ఎప్పుడు లేచింది? తన రచనలగురించి తనకి అవగాహన ఉంది. అదేకదా స్వయ అన్వేషణ లక్ష్యం! అలాగైతే మరి ఈ 700 పేజీలు తను ఎందుకు తగలబెట్టాలి? ఎవరిని కసితీర్చుకోవాలని?

తన కడుపుమంట తీర్చుకోవాలనే ఈ ప్రయత్నం!

షణ్ముగంకి గభీమని ఏడవాలనిపించింది. కళాత్మక తృష్ణ గురించి తను ఎప్పుడో చదివిన గేయం[1] గుర్తుకి వచ్చింది:

***"తల్లీ, చెప్పు! నన్నెందుకు ఉజ్జ్వలమైన వివేకంతో సృష్టించావ్?***

*ఈ సమాజం ఇక వర్ధిల్లడానికి నా జ్ఞానమూ, తెలివి పనికిరావా?"*

కాని ఆఖరికి జీవితంలో తనకి పరాజయమే మిగిలింది. అతను తన రచనలు పాఠకులని పురికొల్పినట్టు రాయలేదని అందరూ అంటున్నారు. ఆ విమర్శకుడు చెప్పేది నిజమేకా వచ్చు. అద్భుతమైన భవనం మనసార, తన కళ్ళకి కనిపిస్తోంది, కాని దాన్ని ఇతరులకి చూపడానికి తాళం చెవి తన దగ్గర లేదు.

తనకి రాయడం చేతకాదని ఎవరన్నారు? తనకది నచ్చింది, తనకోసమే అతను రాసాడు. కాని దాన్ని ప్రచురించాలని ఎందుకు ఇంత ఆవేశం? రాసి రాసి తన్నే కాల్చుకోవాలని వాడు రాస్తున్నాడు. రోజూ ఒక ఆత్మహత్య! అసలు సాహిత్య సృష్టి అంటే ఆత్మహత్య! సృష్టించిన తరువాత మిగిలేది ఏముంది? 'అంతా ఐపోయింది!' అని ఎడతెగని వాంఛ!

అప్పుడే అతనికి ఎవరో గది తలుపుని తట్టడం మెల్లగా వినిపించింది. ఊహాలోకంలో ఉన్న అతనికి అది వెయ్యేళ్ళ దూరంనుంచి వస్తున్నట్టనిపించింది.

---

1 సుబ్రమణ్య భారతి (1882-1921), సుప్రశిద్ధ తమిళకవి రాసినది

ఇప్పుడు సద్దు బలం ఎక్కువై ఆ వెయ్యేళ్ళ దూరం తగ్గుతూ వచ్చింది. 'ఇది యధార్థ ప్రపంచం!' అని ఖాయపరచుతున్నట్టు మ్రోగింది.

అతను వెళ్ళి తలుపు తెరిచాడు. అతని భార్య కోకిలా నిల్చొనివుంది. ఆమె చూపు గది మూల ఉన్న బూడిదమీద వాలింది.

"అదేంటి?" అని కోకిలా అడిగింది.

"నేను!" అన్నాడు షణ్ముగం.

"నేనా?"

"అవును. నేనే దహనమై బూడిద ఐపోయాను!"

ఆమె అతన్ని కొంచెం సేపు తేరిపారి చూసింది.

"మీరు రాస్తూవున్నారే . . . ఆ నవలా?"

ఆమెకి తెలిసిపోయింది. రెచ్చగొట్టాలనే అడుగుతోంది. అతను జవాబు చెప్పలేదు. ఒక సిగరెట్టు వెలిగించుకున్నాడు.

నిదానంగా నడిచివెళ్లి ఆమె ఆ బూడిదని  మేజామీదున్న కాగితంలో ఒక గుత్తిగా పోసింది.

"ఇక మీరు రాయడం ఆపేసినట్టేనా?" అని అడిగినప్పుడు ఆమె కంఠధ్వనిలో ఒక నమ్మకం అతనికి తోచింది.

"నీకు సంతోషంకదూ?"

ఆమె ఆ గుత్తిని మేజామీద భద్రపరచి అతని దగ్గరకి వచ్చింది.

"నాకెందుకు సంతోషం? మీకే తెలియాలి. పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరు పిల్లలకి తండ్రి అయ్యారు. వాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించారా? 'మా ఆయన గొప్ప రచయత!' అని చెప్తే ఏ అంగడివాడైనా ఊరుకుంటాడా? 'సరేలేండి, రెండు మాసాల బాకీ అలాగే ఉంది. అది తీర్చేసి ఇక ఈ నెలకి ఏంకావాలో కొనుక్కోండి!' అని అంటున్నాడు. ఇప్పుడు పులుసుకి మసాలా లేదు. వెళ్ళి మసాలా కొనుక్కొని రండి!"

"మసాలా లేకుండా పులుసు చెసేయ్!"

"ఉప్పు, కారం లేకుండా పులుసు చెయ్యడం నాకు తెలీదు. మీరు మీ కథల్లో మసాలా పెయ్యరు. అందువలనే ఒక publisher కూడా  మీ కథలు ప్రచురించడం లేదు. మీ ఫ్రెండు సుకుమార్ని చూడండి, అతని రాతలో - ప్రతీ పేరాలో - మసాలా! అందుకే అతనికి అంత demand!"

"My God! నువ్వూ literary critic ఐపోయావ్! ఇక నేను కథలు రాయడం మానేయాలి!"

"Good news! బతుకుతెరువుకి ముందు దారి చూడండి. పెళ్ళయి పది సంవత్సరాలలో ఇద్దరు పిల్లలు. ఆరు ఉద్యోగాలు. మూడు నెలలుగా ఏ పనీ లేదు. ఎవరూ 'మేం publish చెయ్యం!' అని అంటే మరెందుకు మీరు ఊరకే రాయాలి?"

"నేను నీకోసమో, మరెవరో చదువుతారని రాయడంలేదు. నేను నాకోసం రాస్తున్నాను. ఇది నా స్వయం అన్వేషణ, నా identity!" అని షణ్ముగం కొంచెం కోపావేశంతో అన్నాడు.

"ఇదిగో, ఇక్కడ ఉంది మీ identity!" అని ఆ బూడిద పొట్లం చూపిస్తూ ఆమె మాట్లాడింది: "ఇది వంటకీ, పొయ్యి ముట్టించడానికీ పనికిరాదు. మన ఇంటిలో పొయ్యికి బదులు కథలే నిత్యమూ మండుతున్నాయి. నా మాట వినండి. అణ్ణాసాలైలో ఒక కంపెనీలో ఒక store clerk పని ఖాళీగా ఉందట. సుందరం Uncle కి తెలిసినవారు దాని Manager అంటున్నారు. మీరు అతన్ని వెళ్ళిచూడండి. సుందరం Uncle ఫోను చేసి చెప్తానన్నారు."

"'Store Clerk' ఉద్యోగమా?"

"మీరేమంటున్నారు? పది సంవత్సరాలలో ఎనిమిది చిల్లరపనులు చేసినవారికి మరేం పని దొరుకుతుంది? ఇక ఎన్నిరోజులు ఇలాగ పనిలేకుండా మనం కాలం గడపడం? మీరు వెళ్ళకపోతే, నేనే ఇక ఉద్యోగం చెయ్యాలి. మీరు కథలు రాసి తగలబెట్టండి!" అని కోకిలా తన కంఠస్వరం కొంచెం పైకెత్తింది.

"సరేలే, నేను వెళ్తాను, నువ్వు కేకపెట్టవద్దు!"

వాడికి మరేంచెయ్యాలని తెలియక ఊరుకున్నాడు. ఏమైనా చెప్తే ఇంకా పెద్ద జగడంగా మారుతుందని భయం కలిగింది.

ఆ మరుదినం షణ్ముగం అణ్ణాసాలైలో ఉన్న ఆ ఆఫీసుకి వెళ్ళాడు. Reception లో ఉన్న అమ్మాయి, jeans, T-shirt తో ఉంది. ఫోనులో ఇంగ్లీషులో సరళంగా మాటాడుతోంది. బొమ్మరీతిగా చిరునవ్వు నవ్వి వాడిని కూర్చోమని జాడ చేసింది. ఆ క్షణమే ఆ చిరునవ్వు మాయమైంది. కొంచెం సేపు తరువాత "మేడమీద Room Number 3 లో Secretary ని చూడండి. అతను మీవెంట వెళ్తారు" అని చెప్పింది ఆ jeans యువతి.

ఆ ఆఫీసు నిర్మలత్వం షణ్ముగంని గదమాయించింది. వాడు మూడవ నంబరు గదికి వెళ్ళి అక్కడ ఉన్న ఇంకొక యువతి దగ్గర తన్ను పరిచయం చేసుకున్నాడు.

"Oh yes, నాతో రండి," అని ఆమె అనగానే షణ్ముగం ఆమె వెంట నడిచాడు.

పెద్ద విశాలమైన గది. తళతళలాడుతున్న మేజామీద కూర్చున్న కల్యాయణ రామన్ కి తన వయస్సే ఉంటుంది. మెడలో గొలుసు నిగనిగలాడింది, కాని మెడ కనిపించలేదు - అంత బలిసిన దేహం, దానికి తగిన ఎత్తు. వాడిని కూర్చోమని సైగ చేసాడు కల్యాణరామన్. షణ్ముగం కూర్చున్నాడు.

"మీకు Mr. మీనాక్షిసుందరం . . . " అని అన్నాడు కల్యాణరామన్.

"నా భార్యకి మేనమామ."

"మీ certificates తరువాత ఇవ్వండి. మీరు M.A., Literature అని Mr. మీనాక్షిసుందరం చెప్పారు. . . " అని అన్నాడు కల్యాణరామన్.

"అవును."

"Professor ఉద్యోగం try చెయ్యలేదా?"

షణ్ముగం ఏమీ అనక ఊరుకున్నాడు.

"ఇదేం పెద్ద పని కాదు - మీ qualification కి. అందుకే అడిగాను."

షణ్ముగం మౌనం వహించాడు.

"మీరొక రచయత అని Mr. సుందరం చెప్పారు. ఎందులో రాస్తున్నారు?"

"ఎక్కడా లేదు."

"అంటే?"

“నేను గుమాస్తా పనికి ఇక్కడకి వచ్చాను. ఒక రచయిత గుమాస్తాగా పనిచెయ్యడం మీరు విని ఉన్నారా? ఆ రోజుల్లో - East India Company పరిపాలనలో - clerk ని writer అని పిలిచేవారు. ఆ కారణం వలనే Calcutta లో ఉన్న Secretariat కి Writers’ Building అని పేరు పెట్టారు. ఆ అర్థంలో మీరు మాటాడుతున్నారా?”

కల్యాణరామన్ వాడిని తేరిపార చూసారు.

“నాకూ literature తో కొంచెం ఆసక్తి ఉంది, అందుకే అడిగాను.”

“Oh, really? I am sorry. నేను సీరియస్ గా రాయడం వలన ఇంతవరకూ ఏదీ publish కాలేదు. నేను తమిళంలో రాస్తాను.”

“I see. నేను తమిళంలో ఎక్కువగా ఏదీ చదవలేదు. నా wife ఎక్కువగా చదువుతుంది. మీరు మీ script ఇస్తే ఆమె చదువుతుంది. నాకూ తమిళంలో చదవాలని ఆశ, కాని టైము ఎక్కడ దొరుకుతుంది? మీరు ఎటువంటి నవలలు రాస్తారు?”

“Art novels.”

“శిల్పాల గురించా? మేం ఇక్కడ antique things export చేస్తున్నాం. మీకు Arts గురించి అన్నీ తెలుసంటే అది మాకు ఒక bonus!”

“అలాగేం కాదు. Art Novel అంటే ఒక విధమైన సాహిత్య ప్రక్రియ. దానికి, శిల్పాలకీ ఏ సంబంధమూ లేదు. విదేశీయుల అనుభవాలగురించి రాసిన కదలు. మీరు Henry James రచనలు చదివివున్నారా?”

“ఎవరు? చదివివుంటాను . . . మీరు రాసిన అన్ని నవలలూ నాకు ఇవ్వండి, నేను చదివిచూస్తాను. By the way, stock taking section లో మీకు ఇప్పుడు పని. మీ మేనమామ Mr. సుందరం చాలా మంచివారు. అతనే నా Income tax ప్రశ్నలన్నీ చూసుకునేవారు. What a wonderful man! అతనికోసమే నేను ఏ procedure చూడకుండా మీకు ఈ ఉద్యోగం ఇస్తున్నాను, తెలిసిందా? మీరు మాటిమాటికీ ఉద్యోగం వదిలేయడం గురించి Mr. సుందరం నాకు చెప్పారు. మీరు ఇక్కడ ఓర్పుగా పని చేస్తే మీకు promotion దొరుకుతుంది.”

“ ఏం promotion?” అని షణ్ముగం అడిగాడు.

“Head Clerk . . . కాని, ఒకటి . . . ఆఫీసులో కథలు రాయకూడదు.”

“Stock taking అంటే ఏమిటి?”

కల్యాణరామన్ calling bell నొక్కాడు. ఒక సేవకుడు వచ్చాడు. “ఇతనితో జటాధరన్ ఆఫీసుకి వెళ్ళు . . . Mr. షణ్ముగం, మీకు జటాదరన్ అన్నీ వివరంగా చెప్తారు. Stock taking లో మునిగిపోయారంటే, మీరు అందులోనే లీనమైపోతారు. కథలు రాయడం మరిచిపోతారు! It is a good readymade for such illness!” అని చెప్పి కల్యాణరామన్ బిగ్గరగా నవ్వాడు.

పట్టరాని కోపంతో షణ్ముగం ముఖం ఎర్రబడింది. కాని ఇంటిలో పొయ్యిలో వంటపని కొనసాగాలి, అవునా?

ఆఫీసు అడుగుమట్టంలో జడాధరన్ ఆఫీసు ఉంది. పేరుకి తగినట్టు పొడుగాటి నెరసిన గడ్డంతో అతనున్నారు. వయస్సు ఎంత అని చెప్పడం కష్టమనిపించింది. యాభై ఉండవచ్చు, నూరు కూడా ఉండవచ్చు.

“నా పేరు షణ్ముగం. మీ section లో పనికి చేరబోతున్నాను. Mr. కల్యాణరామన్ మిమ్మల్ని చూడమని పంపించారు” అన్నాడు షణ్ముగం.

“ముందు ‘Boss’ అని అనడం అలవాటు చేసుకోండి” అన్నారు జటాధరన్.

“I am sorry, Boss!”

“Stock taking ఏం అంత  సులభమైన పని కాదు. మీకంటే చిన్నవయస్సులో నేను ఈ పనికి వచ్చాను. ఇప్పుడూ అదే పని చేస్తున్నాను . . . నేను వెళ్ళిపోతాను. ఇప్పుడు మీరు వచ్చారు. మీ తరువాత ఇంకొకతను వస్తాడు . . . Stock taking మాత్రం నిత్యమూ సాగుతునే ఉంటుంది” అని చెప్పి అతను బిగ్గరగా నవ్వడం ఆరంభించారు. నవ్వు ఆగనేలేదు.

షణ్మగంకి అతన్ని చూడడానికి భయమేసింది. తనకీ ఒక పొటుగాటి నెరసిన గడ్డం పెరిగినట్టు భ్రమ కలిగింది.

*******

,